# తెలంగాణ జర్నలిస్టు జేఏసీ 9 జిల్లాల అధ్యక్షులు నియామకం

## ఉత్తర్వులు జారిచేసిన జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 21: తెలంగాణ జర్నలిస్టు జేఏసీ నుండి 9 జిల్లాల అధ్యక్షులుగా నియమితులయ్యారు. రాష్ట్ర జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్, ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా నుండి కంపాటి శ్రీనివాసరావు, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా విస్లావత్ దశరథ్, వనపర్తి జిల్లా అధ్యక్షులుగా జి. రవి, ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా గుగులోతు బావుసింగ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా బానోతు రవీంద్రనాథ్, వరంగల్ జిల్లా అధ్యక్షులుగా వల్లి ప్రశాంత్, నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా చింతపండు నర్సయ్య, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా అబ్బా కరుణాకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా రెడ్డిమల్ల సత్యంలను నియమిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేశారు. సమాజ సేవ కోసం అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటూన్న జర్నలిస్టులకు సమతుల్య న్యాయం జరగడం లేదని, అలాగే వివిధ శాఖలకు ఎమ్మెల్సీలు ఉన్నట్లే జర్నలిస్టుల కూడా గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇవ్వాల్సిందేనని చైర్మన్ ఉత్తర్వులో పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై శాసనమండలిలో గళం వీప్పేందుకు గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇచ్చినట్లయితే జర్నలిస్టులకు సమన్వయ న్యాయం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్సీ సాధనే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరూ తెలంగాణ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ లో (జేఏసీలో) చేరాలని పిలుపునిచ్చారు. త్వరలో జరిగే హైదరాబాద్ కేంద్రంగా జర్నలిస్టుల సమరభేరి కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొని మన డిమాండ్లు నెరవేరేవరకు పోరాటం చేయాలని తెలిపారు. మాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పిన జేఏసీ చైర్మన్, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# టీపీఆర్టీయూ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా రొట్టె శ్రీనివాస్

## – నూతన పదవి బాధ్యతలు చేపట్టిన రొట్టె శ్రీనివాస్

ధర్మపురి, సెప్టెంబర్ 21 (వాయిస్ టుడే) : జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలం లోని చిన్నాపూర్ గ్రామంలో గల స్థానిక మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల యందు స్కూల్ అసిస్టెంట్ హిందీ పండితుడిగా విధులు నిర్వహిస్తున్న రొట్టె శ్రీనివాస్ తెలంగాణ పీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి చేతుల మీదుగా సంఘ సభ్యత్వంను స్వీకరించిన తధానంతరం జగిత్యాల జిల్లా నూతన అధ్యక్షుడిగా రొట్టె శ్రీనివాస్ ను నియమించారు. ఆదివారం రోజు సాయంత్రం వేళలో ధర్మపురి పట్టణ కేంద్రంలో జరిగిన ముఖ్య సమావేశం నందు కార్యక్రమాన్ని ఉద్దేశించి గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సంబందించిన పెండింగ్ డిఏ లను వెంటనే చెల్లించి పీఆర్సీని వెంటనే అమలు చేయాలి అని కార్యక్రమాన్ని ఉద్దేశించి తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. సోమవారం రోజు పలువురు రోట్టే శ్రీనివాస్ చేపట్టిన పదవి బాధ్యతల పట్ల తమ హార్షం వ్యక్తం చేస్తూ ముందు మరెన్నో పదవి బాధ్యతలు చేపట్టి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పట్ల కృషి చేయాలి అని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, టీపీఆర్టీయూ గౌరవ అధ్యక్షుడు పాతూరి రాజిరెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షుడు, చంద్ర శేఖర్ రావు, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నరుకుల్ల శ్రీధర్ లతో పాటు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబందించిన నాయకులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు, తదితరులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# డీఎస్పీ విలేకరుల సమావేశం

శ్రీకాళహస్తి(వాయిస్ టుడే)సెప్టెంబర్ 21: శ్రీ కాళహస్తిలో నిన్న అనూష అనే మహిళపై సురేష్ అనే వ్యక్తి దాడి చేయడంపై మహిళా రిపోర్టర్ హిమబిందు సోషల్ మీడియా ద్వారా అన్యాయాన్ని ప్రశ్నించడంపై, సురేష్ అనే వ్యక్తి హిమబిందు ఇంటి వద్దకు వెళ్లి ఇంటిలో ఉన్న వస్తువులను ధ్వంసం చేయడంపై ఆమె శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ నమోదు చేసింది,ఈ సందర్భంగా కేసు నమోదు చేసిన వెంటనే పోలీసులు సురేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి న్యాయమూర్తి వద్దకు హాజరు పరిచి రిమాండ్ తరలించారు, ఈ సందర్భంగా శ్రీకాళహస్తి డిఎస్పీఎన్ఎస్ మూర్తి మాట్లాడుతూ నిన్న సురేష్ అనే వ్యక్తి శ్రీకాళహస్తిలో పనిచేసే లేడీ రిపోర్టర్ హిమబిందుపై దౌర్జన్యం చేయడం,ఇంటిలో ఉన్న వస్తువులను నాశనం చేయడం వంటి అంశాలు చేయడంతో,ఆమె టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆశ్రయించి కేసు నమోదు చేసిందని, ఆమె ఇచ్చిన కేసు పై విచారణ చేపట్టి సురేష్ అనే వ్యక్తి గత సంవత్సరం గా అనూష అనే మహిళను హింసిస్తున్నాడని విచారణలో తేలింది,సురేష్ అనే వ్యక్తిని రాత్రి శ్రీకాళహస్తి కోర్టు సముదాయంలో ఉన్న న్యాయమూర్తి వద్ద హాజరు పరిచి రిమాండ్కు తరలించామని, మహిళలకు ఎక్కడ ఎటువంటి ఆపద కలిగిన వెంటనే శ్రీకాళహస్తి డివిజన్లోని పోలీసులు తగువిధంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా కార్యాచరణ చేపట్టాలని సందర్భంగా ఆయన మహిళలకు తెలియజేశారు ఇకపై శ్రీకాళహస్తిలో మహిళలపై ఎవరైనా అరాచకాలు అన్యాయాలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు వెనవెంటనే శ్రీకాళహస్తి డివిజన్లను పోలీసులు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆకతాయిలకు హెచ్చరికలు జారీ చేశారు.

# చింతకుంట కెనాల్ వద్ద ఉద్రిక్తత

## ధర్నా చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలీసులు

## వినాయక నిమోజ్జనానికి నిల్లడిగితే లాఠీ ఛార్జీ చేస్తారా?

## పోలీసుల తీరుపై బీజేపీ కార్యకర్తల ఆగ్రహం



కరీంనగర్,సెప్టెంబర్ 21(వాయిస్ టుడే): వినాయక నిమొజ్జనానికి ఎస్ఆర్ఎస్పి కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. ఈ సందర్భంగా పోలీసులు కరీంనగర్ డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం,కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు లను అరెస్ట్ చేసి బలవంతంగా స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం మాట్లాడుతూ హిందూ పండుగలంటే కాంగ్రెస్ కు అంత చులకన ఎందుకు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు పోయే కాలం దాపురించింది అన్నారు.నీళ్లను వదిలేదాకా ఉద్యమాన్ని కొనసాగిస్తాం అన్నారు.బోయినిపల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ నిమజ్జనానికి నీళ్లివ్వాలని అడిగితే లాఠీలతో కొట్టిస్తారా? అని ప్రశ్నించారు.ఖబడ్దార్ కాంగ్రెస్ నేతల్లారా అని హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే రోడ్లపై తిరగలేరు అన్నారు.డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ అర టీఎంసీ నీళ్లు అడిగితే ఇవ్వకపోవడం దుర్మార్గం, ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడకు నీళ్లు తరలించుకుపోతున్నారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర మంత్రినా? లేక కోదాడ,హుజూర్ నగర్ మంత్రిగా ఉన్నారా,పోలీసుల లాఠీఛార్జ్ హేయనీయం, నిమజ్జనానికి నీళ్లు ఇవ్వకుండే గణేశ్ నిమజ్జనోత్సవాలు నిర్వహించేదెలా,నగర పాలక సంస్థ అన్ని ఏర్పాట్లు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లివ్వకపోవడం దారుణం. నిమజ్జనానికి తక్షణమే నీళ్లు విడుదల చేయాల్సిందే.నీళ్లు విడుదల చేసేదాకా పోరాటం కొనసాగుతుంది.నిమజ్జనానికి నీళ్లివ్వకుంటే కాంగ్రెస్ ను రాజకీయంగా నిమజ్జనం చేస్తాం అన్నారు.





# గ్రామ స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

## గాగిరెడ్డిపల్లిలో పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం

చిగురుమామిడి, సెప్టెంబర్ 21(వాయిస్ ఆఫ్ ప్రజలు): గ్రామాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని గాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ సన్నిల్ల కవిత అన్నారు. మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ సన్నీల్ల కవిత అధ్యక్షతన 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ "పరిశుభ్రమైన గ్రామమే మన లక్ష్యం" అనే సంకల్పంతో గ్రామంలో నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలోని వీధులు, పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్యం ఎంతో ముఖ్యమని, గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడం కేవలం ఒక్కరి బాధ్యత కాదని, ప్రతి గ్రామస్తుడు స్వచ్ఛతను సామాజిక బాధ్యతగా భావించి తన వంతు సహకారం అందించాలని సర్పంచ్ కోరారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రాంతాల్లోనే వేయాలని సూచించారు. గ్రామ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ శ్రమిస్తూ, ఎండా వానలను లెక్కచేయకుండా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికుల సేవలను ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రత్యేకంగా గుర్తించింది. వారి సేవలకు కృతజ్ఞతగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత కోసం తమ వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు మంద శ్రీనివాస్, బొమ్మగాని వెంకటేశం గౌడ్, అన్నవేణి శ్రీనివాస్, మానస, మంజుల, రమ, పంచాయతీ కార్యదర్శి సంపత్, గ్రామస్తులు సంపత్ రెడ్డి, రాజయ్య, కొమురయ్య, గట్టు సంపత్ తదితరులతో పాటు పారిశుధ్య కార్మికులు రాజేశం, సంబయ్య, సమ్మయ్య, రామవ్వ, ముత్తవ్వ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదాన ప్రసాదం అందించిన శ్రీ ఛత్రపతి శివాజీ సేన



జహీరాబాద్, వాయిస్ టుడే (సెప్టెంబర్ 21): జహీరాబాద్ పట్టణంలో శ్రీ ఛత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ బొగ్గుల సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఛత్రపతి శివాజీ సేన సభ్యులు, స్థానికులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాదుల నగర్ గ్రామంలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం

## కోలాటంతో ఆటపాటలతో ఊరేగింపు నిమజ్జనానికి బయలుదేరిన గణపయ్య





నర్సాపూర్ (వాయిస్ టుడే) : హత్నూర మండల పరిధిలోని సాదుల నగర్ గ్రామంలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని సోమవారం నాడు ఆటపాటలతో కోలాటంతో భజన కీర్తనలతో నిమజ్జనానికి విగ్నేశ్వరుడు బయలుదేరాడు ఈ సందర్భంగా చత్రపతి శివాజీ యువసేన నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని వారు తెలిపారు బొజ్జ గణపయ్య పిల్ల పాపలను ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని ఆయనను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన యువకులు నాయకులు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ కళా వేదిక ఆద్వర్యంలో "గుమ్మడి" కి సన్మానం



భద్రాచలం, సెప్టెంబర్ 21: శ్రీ శ్రీ కళా వేదిక ఆద్వర్యం లో జరిగిన 176వ శతాధిక కవి సమ్మేళనంలో గుమ్మడి దుర్గాప్రసాద్ ను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడపు దుర్గాప్రసాద్ ఒక కవిత రాసి వినిపించారు.

"..సారా సర్దారులకు..
నేరాలకు నెలరాజులై...
ఓటమితో...గెలుపు కలలు కంటూ...
కటకటాల పాలై.... కుటుంబాలు పరువు పోయే...
న్యాయం ఎక్కడుంది అంటూ... నాకు న్యాయం చేయండి బాబోయ్...
మత్తుతో చింద్రమౌతున్న బతుకులు...
అమ్మిన నోడు భాగ్యవంతుడు... తాగినోడు తనకాల పాలు...
మధ్యమ మమకారం లేని కజ్జమా అంటూ ఆయన తన కవితను వినిపించారు.

ఇందులోని ముఖ్య ఉద్దేశం సామాజిక భద్రత, కుటుంబాల క్షేమం గురించి తాను కవిత ను రాసినట్లు గుమ్మడి దుర్గా ప్రసాద్ తెలిపారు." శ్రీశ్రీ కళా వేదిక ఐఎస్ఓ గుర్తింపు పొందిన సంస్థ చే తనకు "అక్షర కిరీటి " బిరుదునిచ్చి సత్కరించడం సంతోషకరమని తెలిపారు.




# మహిళా సాంస్కృతి కోత్సవాలను జయప్రదం చేయండి

## తరుణీ తరంగిణీ లోగో ఆవిష్కరణలో తులసి

(భద్రాచలం, సెప్టెంబర్ 21 ) రాజమహేంద్రవరం నగరంలో అక్టోబర్ 4 వ తేదీన దసరా సందర్భంగా జరగబోయే మహిళా సాంస్కృతి కోత్సవాలను జయప్రదం చేయాలని గోదావరి బాలోత్సవం ఆర్గనైజింగ్ సెక్రటరీ పి తులసి కోరారు. ఇందుకు సంబందించిన " తరుణీ తరంగిణీ " లోగో ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక యూటీఎఫ్ భవన్ లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి బాలోత్సవం ఆర్గనైజింగ్ సెక్రటరీ పి తులసి మాట్లాడుతూ సాంస్కృతిక రాజధాని అయినా రాజమహేంద్రవరం నగరంలో దసరా సందర్భంగా తరుణి తరంగిణి పేరుతో మహిళా సాంస్కృతి కోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంట బయట అనేకరకాల పనులతో శతమతమవుతున్న మహిళలకు ఆటవిడుపుగాను, మానసిక ఉల్లాసాన్ని కలిగించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళల్లో అనేక రకాల అంశాల పట్ల ఆసక్తి ఉందని, ప్రతిభా పాటవాలు వున్నాయని, వాటిని ప్రదర్శించుకోవడానికి ఒక వేదికగా ఈ తరుణీ తరంగిణీ ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తరుణీ తరంగిణి, ఆర్ట్స్ కాలేజ్ మహిళా సాధికారత విభాగం ల సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 4వ తేదీ ఆదివారం, ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో ఈ ఉత్సవాలు జరుగుతాయని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా జానపద నృత్యం, శాస్త్రీయ నృత్యం, వెస్ట్రన్ డాన్స్, పాటలు పాడటం, ఏకపాత్రాభినయం, విచిత్ర వేషధారణ, కోలాటం, మైమ్, డ్రాయింగ్, కార్టూన్ గీయటం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, వాయిద్య పరికరాలు వంటి 18 రకాల అంశాలలో పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఇది పూర్తిగా మహిళల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థినిలు, మహిళలు వయసుతో నిమిత్తం లేకుండా 16 సంవత్సరాలనుండి ఏ వయసు వారైనా పాల్గొనవచ్చని తులసి చెప్పారు. ఈ పోటీలు రెండు విభాగాలుగా జరుగుతాయని కాలేజీ విద్యార్థినులంతా జూనియర్స్ విభాగంగా, మహిళలంతా అంటే గృహిణి లు, ఉద్యోగ ఉపాధ్యాయులు, కార్మికులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ ఇలాంటి వారంతా సీనియర్స్ విభాగం గాను ఈ పోటీలు జరుగుతాయని ఆమె తెలిపారు. పోటీలకు సంబంధించిన వివరాలతో బ్రోచర్లు కాలేజీలకు అందిస్తామని తెలిపారు. ఎవరు ఏ పోటీలలో పాల్గొంటారు అనేది ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. మహిళలు మేము ఇచ్చే ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలియజేశారు. అలాగే ప్రతి పోటీలో ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వబడతాయని, పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇస్తామని కార్యక్రమం రోజు పాల్గొన్న అందరికీ మధ్యాహ్నం భోజన ఏర్పాటు కూడా అక్కడే ఉంటుందని తెలియజేశారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**